క్లుప్తంగా

బేతుపల్లి చెరువు నీరు విడుదల



ఎన్‌టీఆర్ కెనాల్‌కు బేతుపల్లి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిరూరల్: సీతారామ ప్రాజెక్ట్, ఎన్‌టీఆర్ కెనాల్‌తో సత్తుపల్లి నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సోమవారం వేంసూరు మండలానికి నీటిని బేతుపల్లి లిఫ్ట్‌వద్ద ఎన్‌టీఆర్ కెనాల్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేంసూరు మండలంలోని 59 చెరువులకు నీరు పుష్కలంగా అందుతుందని, కెనాల్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుల శాఖ డీఈఈ మరియన్న, ఏఎంసీ చైర్మన్ ఆనంద్, చెన్నారావు, శివవేణు, సుజలరాణి, నర్సింహారావు, కృష్ణయ్య, కమల్‌పాషా, రమేష్, వెంకటేశ్వరరావు, గణేష్, జగన్మోహన్‌రావు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కళలకు నిలయం వైరా



కళాకారుడు నాగబత్తిని రవిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: కళలకు, ఆటలకు వైరా నిలయంగా మారిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం వైరాలో నిర్వహించిన వైరా స్పోర్ట్, కల్చరల్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి సీనియర్ కళాకారులను సత్కరించి మాట్లాడారు. ఒకప్పుడు నాటక రంగానికి పేరు గాంచిన వైరా మరోసారి కళలకు కేంద్రంగా మారాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా కృష్ణార్జునరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, సంస్థ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, రవి, రాజశేఖర్, నాగేశ్వరరావు, కాపా మురళీ కృష్ణ, రాంబాబు, దేవేందర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మధిర: మండలంలోని మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసులు సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియాలో జాగ్రత్తలు, సైబర్ నేరగాళ్లు ఉపయోగించే అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా ఉండటం, బలమైన పాస్‌వర్డ్ లను ఉపయోగించడం వంటి అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి తీసుకోవల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తోట నర్సింహారావు, పోలీస్ సిబ్బంది అశోక్, ప్రకాశ్‌రావు, ఏఐసీపీ చైర్మన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

కల్లూరురూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం చేపట్టిందని తహసీల్దార్ పులి సాంబశివుడు అన్నారు. సోమవారం తహసీల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలపై రెండు దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, ఎంపీఓ రంజిత్‌కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ వెంకట్, ఏఓ రూప, వైద్యాధికారి నవ్యకాంత్, ఐసీడీఎస్, ఐకేపీ, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ..

తల్లాడ: ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న కాంగ్రెస్ నాయకుడు గోపిశెట్టి వెంకటేశ్వర్లును రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరామర్శించారు. గోపిశెట్టి గృహానికెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు రమేష్, నరసింహారావు, కోటారెడ్డి, యాకూబ్‌పాషా ఉన్నారు.

అనర్హులను తొలగించాలి

మధిర: ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హులను తొలగించి.. అర్హులకు అందేలా చూడాలని ఖమ్మంపాడు, దెందుకూరు గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గుడ్డిగా వ్యవహరిస్తుందని, అర్హులను విస్మరించి.. ధనవంతులకు, పక్కా ఇల్లు ఉన్న వారికి ఇళ్లను మంజూరు చేశారని విమర్శించారు. సీపీఎం నాయకులు వెంకటనర్సయ్య, అమరయ్య, లాలు, వెంకటేశ్వరావు, గోపి, వజ్రమ్మ, గోపి పాల్గొన్నారు.

సాగు మొదలు.. సాయం కరువు!



- అటకెక్కిన రుణ ప్రణాళిక
- ప్రారంభమైన ఖరీఫ్ సీజన్
- రుణాలు అందించని బ్యాంకులు
- దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

ముదిగొండ: మధిర నియోజకవర్గంలో ఖరీఫ్‌లో వివిధ పంటలు సాగు చేసిన రైతులకు పకృతి కరుణించకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. రబీ సాగులోనైనా నష్టాన్ని పూడ్చుకునేందుకు సిద్ధం కాగా.. అధికారులు రుణాలు ఇవ్వటం లేదు. బ్యాంకుల చుట్టూ తిరిగి విసుగు చెందిన రైతులు.. దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కటంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముదిగొండ మండలంలో రైతులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారు.

రుణాలకు ఎదురుచూస్తున్న రైతులు..

మధిర నియోజకవర్గంలో మెట్ట ప్రాంతంలో వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టాలపాలవుతున్నారు. దీనికి తోడూ పంట రుణాల ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు ససేమిరా అంటున్నారు. ఎలాంటి పట్టా పుస్తకాలు లేకుండానే బ్యాంకులు రుణాలు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ బ్యాంక్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పంటరుణాలు ఇస్తే పెట్టుబడులు భారం కాకుండా కాస్త ఊపిరి పీల్చుకోవచ్చని రైతులు ఆశపడ్డారు. కనీసం పట్టా పెట్టుకోనైనా రుణం ఇస్తారనుకుంటే అదీలేదు. ప్రభుత్వం అందించిన పెట్టుబడులను కొన్ని బ్యాంకులు వడ్డీ కింద జమ చేసుకుంటున్నారు.

వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు..

బ్యాంక్ అధికారులు ససేమీర అనడంతో రైతులు ఇక స్థానిక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా బావించిన వ్యాపారులు అధిక వడ్డీకి నగదు ఇవ్వడంతో పాటు ధాన్యాన్ని తమకే విక్రయించాలని నిబంధన పెడుతున్నారు. చేసేది లేక రైతులు వారి వద్దనే నగదు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఎన్నికల నేపధ్యంలో పార్టీలు రైతుల కుటుంబాల ఓట్ల కోసం పార్టీలు మెనిఫెస్టోలో రైతులకు రుణమాఫీ హామీ ఇవ్వటం వల్ల బ్యాంక్ రుణం తీసుకున్న రైతులు సంతోష పడుతున్నారు. బ్యాంక్ రుణం పొందని వారు నిరాశ చెందుతున్నారు. రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సకాలంలో ఇస్తే ఉపయోగకరం..



రైతులు పంటలు సాగు చేసే సమయం కలుపు, తీసే సమయం వరకు పంట రుణాలు ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఖరీఫ్ పంటల సాగుకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. రుణాలు పొందే రైతులకు బీమా దక్కే అవకాశం ఉంది.

– సరిత, ఏఓ, ముదిగొండ

రుణాలు ఇవ్వాలి..



బ్యాంక్ అధికారులు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు రుణాలు అందించాలి. జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ మధ్య కాలంలోనే కలెక్టర్‌ను కలిసి విన్నవించి, వినతిపత్రం కూడా అందించాం. రుణాలు అందించి ఆదుకోవాలి. రైతులపై వివక్ష సరికాదు.

– కందుల బాస్కర్‌రావు, రైతు సంఘం నేత, వెంకటాపురం

మెనూ ప్రకారం భోజనం అందించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కొణిజర్ల: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ ఎస్.అరుణ, ఎంపీడీఓ ఆర్.ఉపేంద్రయ్య, ఎంఈఓ డి.అబ్రహం తెలిపారు. సోమవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో గల తెలంగాణ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి.. పాఠశాలలోని డార్మెటరీ, వాష్ ఏరియా, మినరల్ వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్ రూమ్, వంటగదిని పరిశీలించారు. బాలికలతో కలిసి భోజనం రుచి చూసి.. విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సోమ్లా, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఎర్రుపాలెం: మండల కేంద్రంలో పలువురికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం మధిర మార్కెట్ చైర్మన్ బండారు నర్సింహారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి,, కడియం శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, మల్లెల లక్ష్మణరావు, షేక్ ఇస్మాయిల్, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీతంపేట గ్రామంలో..

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకులు ముగ్గులు పోయించి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు మడుపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతగా నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాషా, బస్వయ్య, కొండల రావు, మల్లయ్య, యాకోబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

కొణిజర్ల: త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ నాయకులు సిద్ధంగా ఉండాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం కొణిజర్లలోని సీపీఐ కార్యాలయంలో వెంపటి పరశురాములు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మండల సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లో నిజమైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. స్థానికంగా బలంగా ఉన్న ప్రతీ చోట అభ్యర్థులను పోటీలో దించి కొణిజర్ల మండలంలో సీపీఐకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రా బాబు, దొండపాటి రమేష్, మండల కార్యదర్శి గడల భాస్కర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ రమేష్, మణిగె కోటేశ్వరరావు, పాపగంటి సుదర్శన్, పీవీరావు పాల్గొన్నారు.

రక్షణ చట్టం తీసుకురావాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

కల్లూరురూరల్: వ్యవసాయ కూలీలకు సమగ్ర రక్షణకు చట్టం తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. కల్లూరు మండలం యజ్ఞనారాయణపురంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా బడ్జెట్, పనిదినాలను కుదించారని ఆరోపించారు. అనంతరం నాయకులు జాజిరి శ్రీనివాసరావు, అంజయ్య, మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడగా పలు తీర్మానాలు ఆమోదించారు. అలాగే, సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోమతోటి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తన్నీరు కృష్ణార్జున్‌రావు ఎన్నిక కాగా, నాయకులు మోదుగు వెంకయ్య, సామినేని హనుమంతరావు, వీరభద్రం, బీరవెల్లి బాబు, మండేపూడి వెంకటేశ్వరరావు, పల్లి రాజేష్, రావి వెంకటసత్యం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

బోనకల్: మండల కేంద్రంలోని సినిమాహాల్ పక్కన ఆక్రమణకు గురైన పంట కాల్వను పునరుద్ధరించాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. పంట పొలాలకు నీరందించే సాగర్‌కాల్వను కొందరు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మించారని, ఇరిగేషన్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదరని ఫిర్యాదులో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు భాస్కర్‌రావు, పవన్, రైతులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

కల్లూరురూరల్/చింతకాని: కార్మిక హక్కులను కాలరాసేలా కేంద్రప్రభుత్వం నల్ల చట్టాల అమలుకు యతఇనస్తోందని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు ఆరోపించారు. కల్లూరు, చింతకానిలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను హరించారని పేర్కొన్నారు. ఈమేరకు 31న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం కార్మికుల సమస్యలపై తహసీల్దార్లు పులి సాంబశివుడు, కరుణాకర్‌రెడ్డి లకు వినతిపత్రం అందించారు. నాయకులు పుల్లారావు, ఎ.శరత్, శివకృష్ణ, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పారావు, సభ్యులు రాజేష్, నర్సింహారావు, గోపి పాల్గొన్నారు.



చింతకాని: తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న టీయూసీఐ నాయకులు

మహిళలు సంఘటితంగా ఎదగాలి



జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింహారావు

ఎర్రుపాలెం: మహిళలు అన్ని రంగాల్లో సంఘటితంగా ఉన్నత స్థాయికి ఎదగాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, తహసీల్దార్ ఉషాశారద పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో జమలాపురానికి చెందిన దివ్యాంగురాలు అజ్మీరా కావేరి ఏర్పాటు చేసిన జిరాక్స్ సెంటర్‌ను ఎంపీడీఓ సురేందర్, ఏపీఎం హరినారాయణలతో కలిసి వారు ప్రారంభించారు. కావేరికి ఐకేపీ నుంచి రూ. 4.50లక్షల రుణం బ్యాంకు నుంచి మంజూరు కాగా, జిరాక్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

మధిర: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీహరి చౌదరి తెలిపారు. బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రం చేయకపోవటం వలన దోమల ఉధృతి పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్, నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

200లీటర్ల టిన్నర్ ఆయిల్ స్వాధీనం

తల్లాడ: తల్లాడ ఎన్టీఆర్ నగర్ సమీపాన పాత ఇనుము షాపు వద్ద 200 లీటర్ల టిన్నర్ ఆయిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు టిన్నర్ ఆయిల్ డబ్బాను వదిలి వెళ్లినట్లు తేలిందని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కేసు నమోదు

తల్లాడ: మండలంలోని ముద్దునూరు గ్రామంలో ఇనుపనూరి గోపయ్యకు చెందిన నాలుగు కుంటల స్థలంలో నాటిన చెట్లను దౌర్జన్యంగా నరికినందుకు సోమవారం ఐదుగురిపై కేసు నమోదైంది. ఈ నెల 6న మధ్యాహ్నం ఇనుపనూరి గోపయ్య స్థలంలో నాటిన గిన్నె, వేప, నిమ్మ చెట్లను ఇనుపనూరి కుటుంబరావు, ఇనుపనూరి యాకోబు, వెంకయ్య, మారయ్య, ఆకోసు నరికి వేసినారు. నా స్థలంలో చెట్లను ఎందుకు నరికారని అడగ్గా అతనిపై దూషించి, దౌర్జన్యం చేయటంతో గోపయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

నివాళి..

బోనకల్: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు బొగ్గవరపు రామచంద్రయ్య సతీమణి, టీడీపీ మహిళా నాయకురాలు బొగ్గవరపు పద్మావతి(65) సోమవారం మృతి చెందారు. మృతదేహాన్ని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం నేత్రనిధికి ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ నాయకులు రావుట్ల సత్యనారాయణ, కరివేద పిచ్చయ్య, మైనేని రవికుమార్ తదతరులున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పీహెచ్‌సీలో తనిఖీ చేస్తున్న డాక్టర్ బిందుశ్రీ

ముదిగొండ: సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ మిషనర్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ బిందుశ్రీ అన్నారు. సోమవారం ముదిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ బిందుశ్రీ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు, వ్యాక్సిన్, ల్యాబ్, ఫార్మసీల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు జరగాలన్నారు. వైద్యులు, సిబ్బంది అంతా హెడ్‌క్వార్టర్లలోనే ఉండాలని, విధుల పట్ల సమయ పాలన పాటించాలన్నారు. ఆశా వర్కర్ల స్థాయిలోనే డెంగీ జ్వర పరీక్షలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి అరుణాదేవి, స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో వ్యాధులను అరికడదాం..



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ

సత్తుపల్లిటౌన్: సీజనల్ వ్యాధులను ముందస్తుగా అరికట్టడంలో మున్సిపల్, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేయాలని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ, గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.అవినాష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్, పట్టణ ఆరోగ్య సిబ్బందితో నిర్వహించి సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, పైపులైన్ లీకేజీలు తదితర సమస్యలు పరిష్కారానికి వాట్సాప్‌గ్రూపు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి శుక్రవారం తాగు నీటి ట్యాంకులు శుభ్రం చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏఈ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

‘రెగ్యులర్ ఉద్యోగులతోనే బొగ్గు ఉత్పత్తి’

సత్తుపల్లిరూరల్: సింగరేణి పరిధిలో బొగ్గు ఉత్పత్తి కనీసం 50 శాతం రెగ్యులర్ ఉద్యోగులతోనే జరిగేలా పర్యవేక్షించాలని ఏబీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.మాధవనాయక్ డిమాండ్ చేశారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో సోమవారం ఏబీకేఎంఎస్–బీఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లోనూ ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం తీరుతో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుండగా, రిటైర్డ్ ఉద్యోగుల స్థానంలో నియామకాలు జరగడం లేదన్నారు. ఇకనైనా ఉత్పత్తిలో 50శాతం రెగ్యులర్ ఉద్యోగులతోనే జరిగేలా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, కాంట్రాక్టు కార్మికుల భద్రతపై దృష్టి సారించాలన్నారు. పిట్ సెక్రటరీ ఉప్పు శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు టీఎస్.పవన్‌కుమార్, రాంసింగ్, మొగిలిపాక రవి, విత్తనాల నాగప్రసాద్, ఊట్ల గణేష్, సంగం చందర్, రాజమౌళి, డి.రవి, డి.రవెంకటేష్, శ్యాంలాల్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

మధిర: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర హరిజనవాడ హైస్కూల్లో జరుగుతున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల టీసీ క్లాసులకు సోమవారం హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ త్వరలోనే విడుదల కానుందని, ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పీఎస్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు లభించే అవకాశం ఉందన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు..

మధిర: చెడు వ్యసనాలకు యువత బానిస కావొద్దని మధిర సీనియర్ సివిల్ జడ్జి ఎస్.ప్రశాంతి అన్నారు. సోమవారం మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. యువత పక్కదారి పట్టకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి విద్యా సంస్థల చైర్మన్ అనీల్ కుమార్ నెహ్రూ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఏఓ సాంబశివరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుల్లారావు, పీఎల్‌వీలు వెంకట్, వెంకటేశ్వర్లు, అంజయ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు



మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో గత 4 రోజులుగా తాగునీరు రావడం లేదు. బస్టాండ్ సెంటర్‌లో గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా వచ్చే ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో ఎంపీఓ శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి సైదులు జేసీబీ సాయంతో పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. దీంతో గ్రామంలో సాగునీటి సమస్య పరిష్కారమైంది.

విజయలో ‘ఏఐ’పై విద్యార్థులకు శిక్షణ

కొణిజర్ల: కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సర విద్యార్థులకు ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్), జెన్ ఏఐపై నిర్వహించిన శిక్షణ సోమవారంతో ముగిసింది. హైదరాబాద్‌కు చెందిన మైస్పార్క్ అకాడమీతో ఒప్పందం చేసుకుని గత నెల రోజులుగా విద్యార్థులకు ఏఐపై శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేరీర్ గైడెన్స్ సిస్టమ్, టైమ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, లెర్నింగ్ మేక్ ఈజీ, విజన్ కేరీర్ కోచ్ వంటి ఏఐ టూల్స్ రూపొందించారు. వీరికి స్పీడ్ ల్యాబ్స్ సీఈఓ హర్షసింగ్, ఫాతిమా సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, మైస్పార్క్ అకాడమీ సీఈఓ శ్రీకవిత ఎర్రా మాట్లాడుతూ.. నిజజీవితంలో విద్యార్థులకు, సామాన్యులకు ఉపయోగపడే ఏఐ టూల్స్ విద్యార్థులు తయారు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆయేషాతరుణమ్, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏఓ డాక్టర్ ఫరీద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..



మోటివేటర్ శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంఈఓ దామోదరప్రసాద్

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ బోధించిన ఉపాధ్యాయుడు తాళ్లూరి శ్రీనివాసరావును సోమవారం ఎంఈఓ దామోదరప్రసాద్ సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. ఈ మోటివేషన్ క్లాసులను అన్ని పాఠశాలల్లో బోధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గిరిజారాణి, లాల్ సయ్యద్, శారదాదేవి, సనత్‌కుమార్, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మీ, రామకృష్ణ స్వామి, విద్యాదర, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు వితరణ



బ్యాగులు అందుకున్న విద్యార్థులతో లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని వైరా బీసీ కాలనీ రెండో వార్డులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో.. 45మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణగా అందజేశారు. అంతకు ముందు వైరా వేద పాఠశాలలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో విద్యార్థులతో కలిసి మురళీకృష్ణ కేక్ కట్ చేయగా.. పలువురు లయన్స్‌క్లబ్ పెద్దలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ కంటి ఆస్పత్రిలో కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి బ్రెడ్, టిఫన్ అందజేశారు. కార్యక్రమంలో లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, చింతోజు నాగేశ్వరరావు, పెనగొండ ఉపేందర్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, మాదినేని సునీత, ఉండ్రు వరలక్ష్మి, జాలా మహలక్ష్మి, బుచ్చి రామారావు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

వైరారూరల్: గర్భిణులకు ఉచిత ఆటో రవాణా సౌకర్యం కల్పిస్తున్న కేజీ సిరిపురం గ్రామానికి చెందిన సోషల్ వర్కర్ షేక్.లతీఫ్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. మండలంలోని ముసలిమడుగు ప్రాథమిక పాఠశాలలోని సుమారు 24 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షర్మిల ఉషారాణి, ఉపాధ్యాయులు నర్సింహారావు, సీహెచ్ శ్రీనివాసరావు, సైదా తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 మధిర ఎస్.కె. సైదులు - 90524 34278
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642